WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 108 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 8 జూన్ 2026 | వెల : 2-00



# చరిత్ర తిరగరాయనున్న మోదీ!

## కాలం మారింది.. రికార్డు మారింది!

- నాడు రేడియో కాలపు రాజకీయం.. నేడు రీల్స్ కాలపు పోరాటం..!
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 10 ఒక మైలురాయిగా నిలిచిపోనుంది
- ప్రస్తుత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజున ఒక అరుదైన, చారిత్రాత్మక రికార్డును తన పేరిట లిఖించుకోనున్నారు
- స్వతంత్ర భారతదేశంలో ఎన్నికల ద్వారా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలవనున్నారు
- దీంతో, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన సుదీర్ఘ కాలపు రికార్డును నరేంద్ర మోదీ అధిగమించనున్నారు.

3లో

“ *భారత ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 10 ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ప్రస్తుత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజున ఒక అరుదైన, చారిత్రాత్మక రికార్డును తన పేరిట లిఖించుకోనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికల ద్వారా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలవనున్నారు. దీంతో, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన సుదీర్ఘ కాలపు రికార్డును నరేంద్ర మోదీ అధిగమించనున్నారు. అంతకుముందు, గత ఏడాది జూలైలోనే మోదీ.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న రికార్డును దాటేశారు. ఈ సందర్భంగా, ఎన్నికల పరీక్షలో మోదీ, నెహ్రూల స్థానం ఎక్కడ ఉందో అర్థం చేసుకుందాం. వందలాది పార్టీల పోటీలో మోదీ గెలుస్తుండగా, నెహ్రూ ఎలా గెలుపు బాటలో కొనసాగారు?*



# సర్కారు బడి.. సూపర్ స్టడీ




**వేసవి సెలవుల అనంతరం రాష్ట్రం లోని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న వేళ విద్యా వ్యవస్థలో అమలవుతున్న నూతన విధానాలు, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల బాధ్యతలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల పై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో స్వర్ణసాగరం దినపత్రిక మండల విద్యాశాఖ అధికారితో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించి, ప్రస్తుత విద్యా పరిస్థితులు, ప్రభుత్వ లక్ష్యాలు, పాఠశాలల అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలపై సమగ్ర వివరాలను సేకరించింది. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అధికారుల అభిప్రాయాలను ఈ ప్రత్యేక ప్రశ్నవేదిక ద్వారా పాఠకులకు అందిస్తున్నాం.**

**ప్ర : వాకాడు మండలంలో ప్రభుత్వ పాఠశాల సంఖ్య ఎంత? వాటిలో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య ఎంత?**

జ : వాకాడు మండలంలో మొత్తం 72 పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 4 జెడ్పి హైస్కూల్ లు, 1 అంబేద్కర్ గురుకుల పాఠశాల, 68 ప్రైమరీ అప్పర్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. వాటిలో గత ఏడాది కంటే పది శాతం విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రభుత్వం టార్గెట్ విధించింది. అంటే వాకాడు మండలంలో 2734 మంది విద్యార్థులను ప్రభుత్వం టార్గెట్ పెట్టగా, వాటిలో 2604 మంది విద్యార్థులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో సిద్ధంగా ఉన్నారు.

**ప్ర : ఈ విద్యా సంవత్సరానికి (2026-27) విద్యార్థులకు ప్రభుత్వం అందించే పుస్తకాలు, యూనిఫామ్ వంటి తదితర విద్యా సామాగ్రి అందుబాటులోకి వచ్చిందా..?**

జ : రాబోవు నాలుగు రోజులలో పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే విద్యార్థులందరికీ కావలసిన విద్యా సామాగ్రి మొత్తం ప్రభుత్వం మండల విద్యాశాఖకు అందజేసింది. వచ్చిన విద్యా సామాగ్రిని ఈనెల 12వ తేదీ లోపు ఆయా పాఠశాలకు పంపించే ఏర్పాట్లను మండల విద్యాశాఖ వేగంగా నిర్వహిస్తోంది.

**ప్ర : బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డ్రాప్ అవుట్ విద్యార్థులపై ఎలాంటి దృష్టి సారించారు..?**

జ: విద్యార్థుల డ్రాప్ అవుట్ సమస్యను తగ్గించేందుకు బడి పిలుస్తుంది కార్యక్రమం అద్భుతంగా పనిచేస్తుంది. బడి ఈడు పిల్లలు అందరూ ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలను తొలగించేందుకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందజేస్తున్న వసతులు, సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన, విద్యార్థుల సత్ఫలితాలపై మా వంతుగా కృషి చేస్తున్నాం.

**ప్ర : దూరప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు రవాణా సౌకర్యాలపై ఎలాంటి చర్యలు చేపట్టారు..?**

జ: ప్రాథమిక పాఠశాలల మెర్జింగ్ కారణంగా విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది ఈ సమస్యను తగ్గించేందుకు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 600 రూపాయలు ట్రావెల్ అలవెన్స్ ప్రభుత్వ అందిస్తోంది. అవసరమైన చోట ఆర్టీసీ అధికారులతో మాట్లాడి విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం.

**ప్ర : తీర ప్రాంత విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఏమైనా ఉందా..?**

జ: తీర ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సీజనల్ హాస్టలను ఏర్పాటు చేసి మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోసం గ్రామం విడిచి వెళ్లే సమయంలో పిల్లల చదువు ఆగిపోకుండా వాలంటీర్ల ద్వారా సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేశాము. మూల పడవ గ్రామంలో 30 మంది విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక వసతి కల్పించాము.

**ప్ర : ఉపాధ్యాయుల కొరత ఉందా..? ఉంటే సర్దుబాటుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?**

జ: మండలంలో విద్యాశాఖకు ఉన్న పెద్ద సమస్య ఉపాధ్యాయుల కొరత. మొత్తం అవసరమైన 136 మంది ఉపాధ్యాయుల స్థానంలో కేవలం 66 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదనంగా మరో 16 మంది డిప్యూటేషన్ లో ఉన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ విధానం ద్వారా ఇతర మండలాల నుంచి ఉపాధ్యాయుల సర్దుబాటుపై ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న “వన్ ప్లస్ ఫోర్” సిస్టం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న స్కూల్ ప్రారంభమైన తర్వాత ఉపాధ్యాయుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం.

**ప్ర : గత ప్రభుత్వం విద్యార్థుల మెరుగైన సౌకర్యార్థం నాడు నేడు కార్యక్రమం ద్వారా నిర్మించిన నూతన భవనాలు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి వాటి పరిస్థితి ఏమిటి..?**

జ : గత ప్రభుత్వం నాడు – నేడు ద్వారా నిర్మించిన నూతన భవనాలలో 10 భవనాలు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వానికి నివేదిక కూడా పంపించాము. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వీటిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**ప్ర : పాఠశాల పునః ప్రారంభం నేపథ్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు తగిన విధంగా సరైన మౌలిక వసతులు ఉన్నాయా..?**

జ: మండలంలో పాఠశాలల మౌలిక వసతులు సంతృప్తికరంగానే ఉన్నాయి. ముఖ్యంగా మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం కింద గుర్తించిన 18 మోడల్ ప్రైమరీ స్కూల్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నాం. కాంపౌండ్ వాల్ నిర్మాణం తరగతి గదుల మరమ్మతులు డెస్కు బెంచీల రిపేర్ పాఠశాల పెయింటింగ్ వంటి వాటిని డోనర్స్ సహాయంతో నిర్వహించే విధంగా ప్రభుత్వం పోర్టల్ అందుబాటులో ఉంచింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అవసరాల ఆధారంగా ఎస్టిమేట్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది.

**ప్ర : ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందని మీరు అభిప్రాయపడుతున్నారు..?**

జ: విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి ఉపాధ్యాయుల కొరతను అధికమించాలి, తీరప్రాంత రవాణాను మరింత విస్తరింప చేయాలి, మౌలిక వసతులు అన్ని పాఠశాలల్లో సమానంగా అభివృద్ధి పరచాలి, డ్రాప్ అవుట్లపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. ప్రస్తుతం ఇవన్నీ జరిపించి “ప్రభుత్వ బడులు విద్యార్థుల భవితకు బంగారు గుడులు” అన్న నమ్మకాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేస్తాం.

# రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు



- దిల్లీ వేదికగా ఎనిమిదో భారత్-ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం
- భారత్‌కు వచ్చిన ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో-జైశంకర్‌తో పోటీ
- ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో

3



# ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

- ఇప్పుడెందుకు రోడ్లపైకి రారు?’
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్‌పీజీ ధరల పెంపుపై రచ్చ చేసిన బీజేపీ నేతలు
- మరి ఇప్పుడు సిలిండర్లతో రోడ్లపైకి ఎందుకు రావడం లేదని నిలదీసిన కాంగ్రెస్

# చరిత్ర తిరగరాయనున్న మోదీ!

భారత ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 10 ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ప్రస్తుత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజున ఒక అరుదైన, చారిత్రాత్మక రికార్డును తన పేరిట లిఖించుకోనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికల ద్వారా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలవనున్నారు. దీంతో, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన సుదీర్ఘ కాలపు రికార్డును నరేంద్ర మోదీ అధిగమించనున్నారు. అంతకుముందు, గత ఏడాది జూలైలోనే మోదీ.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న రికార్డును దాటేశారు. ఈ సందర్భంగా, ఎన్నికల పరీక్షలో మోదీ, నెహ్రూల స్థానం ఎక్కడ ఉందో అర్థం చేసుకుందాం. వందలాది పార్టీల పోటీలో మోదీ గెలుస్తుండగా, నెహ్రూ ఎలా గెలుపు బాటలో కొనసాగారు? తెలుసుకుందాం.

అప్పుడు పరిస్థితులు వేరు, ఇప్పుడు పరిస్థితులు వేరు. భారతదేశ ప్రజాస్వామ్యం విశాలమైనది, నిరంతరం మారుతూ ఉంటుంది. నేటి ఎన్నికల రాజకీయాలు 1950, 1960ల నాటి వాటికి పూర్తిగా భిన్నమైనవి. అప్పుడు రాజకీయాల స్వరూపం వేరుగా ఉండేది. నేడు పోటీ మరింత తీవ్రంగా ఉంది. అందువల్ల, జవహర్‌లాల్ నెహ్రూ -- నరేంద్ర మోదీల ఎన్నికల విజయాలను పోల్చి చూసేటప్పుడు, ఆనాటి సామాజిక, రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం. స్వాతంత్ర్యం తర్వాత నెహ్రూ భారతదేశానికి దిశానిర్దేశం చేశారు. ఆయన 1952, 1957, 1962లో వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించారు. మరోవైపు, నరేంద్ర మోదీ 2014, 2019, 2024లో వరుసగా మూడుసార్లు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2024లో, వందలాది రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో నిలదొక్కుకున్న సమయంలో ఆయన మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఫలితంగా, ఎన్డీఏకు మెజారిటీ లభించింది, కానీ భారతీయ జనతా పార్టీ ఏకపక్ష మెజారిటీ సాధించలేకపోయింది.

నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన 2019, 2024లలో వరుసగా మూడు సార్లు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విధంగా, జూన్ 10 నాటికి ఆయన మొత్తం పదవీకాలం 4,399 రోజులు అవుతుంది. పండిట్ నెహ్రూ ఎన్నికైన ప్రధానమంత్రిగా 4,398 రోజులు దేశానికి సేవలందించారు. అయినప్పటికీ, మొత్తం పదవీకాలం విషయంలో నెహ్రూ ఇప్పటికీ ముందున్నారు. ఆయన 1947 ఆగస్టు 15 నుండి 1964 మే 27 వరకు దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు.

**నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యం**

నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యం. నెహ్రూ కాలంలో, భారతదేశానికి అప్పుడే స్వాతంత్ర్యం వచ్చింది. దేశంలో కాంగ్రెస్‌కు చాలా బలమైన గుర్తింపు ఉండేది. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన శక్తిగా పరిగణించబడింది. అందువల్ల, ప్రజలకు కాంగ్రెస్‌పై భావోద్వేగ విశ్వాసం ఉండేది. ప్రతిపక్ష పార్టీలు ఉన్నప్పటికీ, వాటి ప్రభావం పరిమితంగా ఉండేది. భారతదేశం చట్టబద్ధంగా ఏక-పార్టీ దేశం కానప్పటికీ, ఎన్నికల రాజకీయాలలో కాంగ్రెస్‌కు అపారమైన ఆధిపత్యం ఉండేది. అనేక రాష్ట్రాలలో, కాంగ్రెస్ సహజసిద్ధమైన ఎంపికగా మారింది. ప్రతిపక్షం చిన్న చిన్న పార్టీలుగా విడిపోయింది. వాటికి సంస్థాగత నిర్మాణం, వనరులు, జాతీయ గుర్తింపు కొరవడ్డాయి. ఈ వాతావరణంలో నెహ్రూకు అపారమైన ప్రజాదరణ ఉండేది. ఆయన స్వతంత్ర భారతదేశపు మొదటి ప్రధానమంత్రి. ఆయన ఆధునిక భారతదేశానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి మద్దతుదారుడు. ప్రజలు ఆయనను జాతి నిర్మాణానికి ప్రతీకగా భావించారు. అందువల్ల, ఆయన విజయం కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాదు, నూతన భారతదేశపు పయనానికి ప్రజల ఆమోదం.

**మోదీ హయాంలో వందలాది పార్టీల మధ్య పోటీ**

మోదీ హయాంలో వందలాది పార్టీల మధ్య పోటీ. నరేంద్ర మోదీ శకం పూర్తిగా భిన్నమైనది. నేడు భారతదేశంలో రాజకీయాలు చాలా వరకు విస్తరించాయి. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, కులం, వర్గం, భాష, ప్రాంతం ఆధారిత పార్టీలు ఉన్నాయి. ఎన్నో చిన్న పార్టీలు సైతం ఎన్నికల సమీకరణాన్ని మార్చగలవు. 2024 ఎన్నికలు ఈ నూతన రాజకీయాలకు ఒక ఉదాహరణ. ఈ ఎన్నికలలో వందలాది పార్టీలు బరిలోకి దిగాయి. ఓటర్లు మరింత చైతన్యవంతులయ్యారు. మీడియా, సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగింది. ప్రతి అంశంపై చర్చ జరుగుతుంది, ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన లెక్క ఉంటుంది. ఇటువంటి వాతావరణంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం అంత సులభం కాదు.

మోదీ 2014లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2019లో అంతకంటే పెద్ద మెజారిటీతో తిరిగి వచ్చారు. అయితే, 2024లో బీజేపీకి స్వతంత్ర మెజారిటీ రానప్పటికీ, ఎన్డీఏకు మెజారిటీ రావడంతో మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ విజయంతో, నెహ్రూ తర్వాత వరుసగా మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేసిన వారి జాబితాలో ఆయన చేరారు.

**ఇద్దరు నాయకుల విజయానికి ఆధారం ఏమిటి?**

నెహ్రూ విజయం వెనుక స్వాతంత్ర్య పోరాట సంప్రదాయం, కాంగ్రెస్ పార్టీ బలమైన సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. ప్రతిపక్షం బలహీనంగా ఉండేది. దేశంలో రాజకీయ అవకాశాలు పరిమితంగా ఉండేవి. ప్రజలు స్థిరత్వాన్ని కోరుకున్నారు, నెహ్రూ దానికి ప్రతీకగా నిలిచారు. మోదీ విజయం వెనుక ఆధారం భిన్నమైనది. ఆయన బలమైన నాయకత్వ ప్రతిబింబం, జాతీయవాదం, సంక్షేమ పథకాలు, బీజేపీకి బలమైన సంస్థాగత నిర్మాణం ఆయన రాజకీయాలకు ఆధారం. మోదీ ఓటర్లతో నేరుగా సంభాషించే శైలిని అలవరచుకున్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎన్నికల సందేశంలో భాగంగా చేశారు. మహిళా ఓటర్లు, యువ ఓటర్లు, లబ్ధిదారుల వర్గం ఆయన ఓటర్లలో ముఖ్యమైన భాగంగా మారారు.

**ఎన్నికల రంగంలో తేడాలు..!**

నెహ్రూ కాలంలో ఎన్నికలు ఘనంగా జరిగేవి, కానీ పోటీ పరిమితంగా ఉండేది. ఎన్నికల సంఘం కొత్తది. అక్షరాస్యత తక్కువగా ఉండేది. రేడియో ప్రధాన మాధ్యమంగా ఉండేది. ప్రజలను చేరుకోవడానికి మార్గాలు పరిమితంగా ఉండేవి. కాంగ్రెస్ పట్టు గ్రామాలకే పరిమితమై ఉండేది. మోదీ కాలంలో ఎన్నికలు సాంకేతికత ఆధారితంగా మారాయి. టీవీ, ఇంటర్నెట్, సోషల్ మీడియాలకు విపరీతమైన ప్రభావం ఉంది. ప్రతి పార్టీ తమ సందేశాన్ని తక్షణమే ప్రజలకు చేరవేయగలదు. ప్రతి పొరపాటు తక్షణ సమస్యగా మారగలదు. రాజకీయ కథనం రోజూ మారవచ్చు. అందువల్ల, ఈ రోజు ఎన్నికల్లో గెలవడం అనేది కేవలం ప్రజాదరణకు సంబంధించిన విషయం కాదు, వ్యూహం, వనరులు, పొత్తులు, సందేశ నియంత్రణ వంటి అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది.

**నెహ్రూ ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?**

నెహ్రూ పెద్ద పోరాటం ఎన్నికల పోటీ కంటే ఎక్కువగా దేశ నిర్మాణానికి సంబంధించినది. రాజ్యాంగాన్ని అమలు చేయడం, ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం, దేశ విభజన బాధ నుండి దేశాన్ని బయటకు తీసుకురావడం, పేదరికం, నిరక్షరాస్యత, పారిశ్రామిక వెనుకబాటుతనాన్ని పరిష్కరించడం వంటివి ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కూడా ఒక ప్రధాన సమస్య. ఆయన భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించారు కాబట్టి ఆయన విజయం ముఖ్యమైనది. అనేక కొత్త దేశాలలో ప్రజాస్వామ్యం పతనమైంది, కానీ భారతదేశంలో ఎన్నికలు కొనసాగాయి. అధికారం ప్రజా ఓటు ద్వారానే నిర్ణయించబడింది.

**మోదీ ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి?**

మోదీకి సవాళ్లు భిన్నంగా ఉన్నాయి. నేడు భారతదేశం ఒక స్థిరమైన ప్రజాస్వామ్య దేశం, కానీ ప్రజల ఆకాంక్షలు బాగా పెరిగాయి. ఉద్యోగాలు, వేగవంతమైన అభివృద్ధి, మంచి రోడ్లు, విద్యుత్, నీరు, డిజిటల్ సేవల కోసం డిమాండ్ పెరిగింది. జాతీయ భద్రత, ప్రపంచ వేదికపై భారతదేశ పాత్ర కూడా ముఖ్యమైన అంశాలుగా మారాయి. 2024 తర్వాత, ప్రభుత్వం మిత్రదేశాల మద్దతుపై మరింతగా ఆధారపడాల్సి వచ్చింది. అందువల్ల, తన మూడవ పర్యాయంలో నాయకత్వంలో సమతుల్యతను కాపాడుకోవడం అనే సవాలును మోదీ ఎదుర్కొంటున్నారు.

**నెహ్రూ -- మోదీలను ఎలా పోల్చాలి?**

నెహ్రూ, మోదీలను నేరుగా పోల్చడం అంత సులభం కాదు. ఇద్దరూ వేర్వేరు యుగాలకు చెందిన నాయకులు. నెహ్రూ హయాంలోని భారతదేశం అభివృద్ధి చెందుతుండగా, మోదీ హయాంలోని భారతదేశం ఆత్మవిశ్వాసంతో, పోటీతత్వంతో ఉంది. నెహ్రూ జాతీయ సమైక్యత, సంస్థాగత నిర్మాణం వంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. కాగా, మోదీ అభివృద్ధి, ప్రపంచ పోటీ, సంక్లిష్టమైన ప్రజాస్వామ్య రాజకీయాలను ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ, ఒక సారూప్యత స్పష్టంగా ఉంది. ఇద్దరూ వరుసగా మూడుసార్లు ప్రభుత్వాన్ని గెలుచుకున్నారు. ఇద్దరూ తమ పార్టీలను జాతీయ రాజకీయాలకు కేంద్రబిందువుగా నిలిపారు. ఎన్నికల పరీక్షలో చూసినప్పుడు, నెహ్రూ, మోదీ ఇద్దరూ అసాధారణ నాయకులే. కాంగ్రెస్ ఆధిపత్యం ఉన్న కాలంలో నెహ్రూ మూడు పర్యాయాలు గెలిచి, నూతన ప్రజాస్వామ్యానికి స్థిరత్వాన్ని అందించారు. వందలాది పార్టీలు, ప్రాంతీయ శక్తులు, తీవ్రమైన మీడియా వాతావరణం ఉన్న అత్యంత పోటీతత్వ యుగంలో మోదీ అధికారాన్ని నిలబెట్టుకున్నారు. అందుకే పోటీతత్వ ప్రజాస్వామ్యం నేపథ్యంలో నెహ్రూ పనితీరును చారిత్రాత్మకంగా, మోదీ పనితీరును గొప్పగా పరిగణిస్తారు. నెహ్రూ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయగా, మారుతున్న ప్రజాస్వామ్యంలో మోదీ నిలకడగా ఎన్నికల విజయాన్ని సాధించారు. వీరిద్దరినీ పోల్చి చూస్తే ఒక పెద్ద పాఠం స్పష్టమవుతుంది, అదేమిటంటే భారత ప్రజాస్వామ్యం నిరంతరం మారుతూ ఉంటుంది. నాయకులు మారతారు, పార్టీలు మారతాయి, సమస్యలు మారతాయి, కానీ తుది నిర్ణయం మాత్రం ఓటర్లదే..!

# 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి ప్రతిపక్ష ఇండి కూటమి సమావేశం సోమవారం దిల్లీలో జరగనుంది. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే ఈ భేటీకి 'ఇండియా జన్ బంధన్' అని నామకరణం చేశారు. ఈ సమావేశానికి 23 రాజకీయ పార్టీలకు చెందిన నేతలు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇతర కారణాలతో కొన్ని పార్టీలు ఈ భేటీకి రాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరుకానప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మద్దతు ఉంటుందని సందేశం పంపాయని జైరాం రమేశ్ చెప్పారు. భారత్ లాగే 'ఇండియా జన్ బంధన్' కూడా తన వైవిధ్యాన్ని చాటుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిం చడంపై ఇండి కూటమి సమావేశం కానుంది. జాతీయ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉమ్మడి వ్యూహాలతో ఎలా నిలదీయాలనే అంశంపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించను న్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశా ల్లో అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చలు జరిపే అవకాశం ఉంది. వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా విపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ఈ భేటీ కీలకం కానుంది.



**'లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ'**

అయితే, ఎక్స్? పోస్టులో జైరాం రమేశ్? ఇంకా కొన్ని విషయాలను పంచుకున్నారు. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును కాలరాయడంతో పాటు రాజ్యాంగంపై దాడి, విపక్షాలను దర్యాప్తు బృందాలు లక్ష్యంగా చేసుకోవడం వంటి పరిణామాలను ఆయా పార్టీలు ఖండించాయని ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే, కోట్లాది మంది భారతీయుల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తూ, ఎడతెరిపి లేని ధరల పెరుగుదలతో కుటుంబ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ, లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ, పెట్టుబడుల వాతావరణాన్ని నీరుగారుస్తూ, తన విదేశాంగ విధానంతో జాతీయ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలకు పార్టీల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు.

**భేటీకి హాజరుకాని డీఎంకే**

ఇక, ఈ భేటీ విషయానికొస్తే, వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాలేక పోతున్నాయని జైరాం రమేశ్? పేర్కొన్నారు. ఇండి కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. తమిళనాడులో కాంగ్రెస్ 'ద్రోహం' చేసిందని ఆరోపిస్తూ డీఎంకే ఈ సమావేశానికి గైర్హాజరు కానుండగా, కేరళలో వామపక్షాలు బీజేపీతో కుమ్మక్కయ్యా యని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కూటమికి ఆప్? బహిరంగంగానే దూరంగా ఉండగా, ఈ సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే ఇదివరకే నిర్ణయం ప్రకటించింది. ఇక, దిల్లీ వేదికగా సోమవారం జరగనున్న ఇండి కూటమి సమావేశంపై సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పందిం చారు. చాలా కాలం తర్వాత ఇండి కూటమి అధికారిక సమావేశం జరగబోతోందని చెప్పారు. అయితే, దీని ఎజెండా ఏమిటి, సమావేశానికి ఎవరెవరు హాజరవుతారు అనే విషయాలపై స్పష్టత లేదని, కానీ చర్చించాల్సిన అంశాలు మాత్రం చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశం స్పష్టమైన సంకల్పంతో, స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోందని, అలాగే, ఇండి కూటమి ఐక్యంగా ఉందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నంగా ఈ సమావేశం కనిపిస్తోంది. గతంలో కూడా పార్లమెంటు సమావేశాలకు ముందు సంప్రదింపుల కోసం ఇండి కూటమి నాయకత్వం సమావేశమయ్యేది. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీలు సభలో సమన్వయం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించేవి.

## ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధరలు భారీగా పెంచిన నేపథ్యంలో మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. యూపీఏ హయాంలో ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసిన బీజేపీ నేతలు, ఇప్పుడు ఎల్‌పీజీ ధరలు పెరుగుతుంటే, సిలిండర్లు పట్టుకొని రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. "వంటగ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరగడం సామాన్యులను అతలాకుతలం చేసేలా ఉంది. మోదీ ప్రభుత్వం గత 4నెలల్లో గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.89 పెంచింది. ఇక్కడ మాకు 3 ప్రశ్నలు ఉన్నాయి. పశ్చిమాసియా సంక్షోభానికి ప్రతిస్పందనగా 41 దేశాల నుంచి ఇంధన వనరులు దిగుమతి చేసుకుంటున్నామని మోదీ పార్లమెంట్?లో గొప్పలు చెప్పారు. ఇప్పుడు దానికేమైంది గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఎల్?పీజీ కొరత ఎందుకు ఉంది? ఉజ్వల పథకం కింద 2025-26 కాలంలో 5.56 కోట్ల కుటుంబాలకు ఒక్క రీఫిల్ కూడా లభించలేదు. (వాస్తవానికి ఒక్కసారి చేశారు). వీరిలో 3.30 కోట్ల కుటుంబాలు ఒక్క సిలిండర్ కూడా రీఫిల్ చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితి పశ్చిమాసియా సంక్షోభానికి ముందే ఉంది. ఇది మోదీ సర్కార్ లాభార్జన ఫలితం కాదా యూపీఏ హయాంలో మోదీ, బీజేపీ నేతలు ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసేవారు. కానీ గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఎల్?పీజీ ధరలను రూ.530 పెంచిన మాట వాస్తవం కాదా మరి ఇప్పుడు బీజేపీ నేతలు గ్యాస్? సిలిండర్లతో రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదు" మరోవైపు, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) భారీ లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ, ఎల్‌పీజీ ధరలను పదేపదే ఎందుకు పెంచుతున్నారని కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మూడు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు కలిసి 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.77,280.65 కోట్ల మేర లాభపడ్డాయి. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 130 శాతం అధికం. 2025-26 నాలుగో త్రైమాసికంలో ఈ మూడు కంపెనీలు రూ.19,470 కోట్ల లాభాలను పొందాయి. గతేడాది ఇదే కాలంతో పోల్చితే, వాటి లాభం 40 శాతం మేర పెరిగింది. ఈ విధంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీ లాభాలు గడిస్తున్నప్పటికీ, పదే పదే వంట గ్యాస్ సిలిండర్? ధరలను గుట్టుచప్పుడు కాకుండా ఎందుకు పెంచుతున్నారు 2026 మార్చి 7న వంట గ్యాస్ సిలిండర్? ధరను రూ.60 పెంచిన మీరు, ఇప్పుడు మరో రూ.29 పెంచారు. ఒకవైపు చమురు కంపెనీలు లాభాల్లో మునుగుతుంటే, ప్రజలు మాత్రం ఈ క్రూరమైన ధరల విధానం కింద నలిగిపోతున్నారు. ఇదేనా మీ పాలన"

**పౌరులను రక్షించలేకపోతున్న విశ్వగురు!**

ఎల్?పీజీ ధరల పెంచిన నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేసింది. మోదీ ప్రభుత్వం పెరుగుతున్న ధరల భారాన్ని సామాన్యులపైకి నెడుతూ, సంపన్నులను మాత్రం ఏమీ చేయకుండా వదిలేస్తోందని ఆరోపించింది. "ఎల్?పీజీ సిలిండర్ ధర మరో రూ.29 పెరిగింది. ఇదే బీజేపీ మోడల్?. అంతర్జాతీయ సంక్షోభాలు తలెత్తినప్పుడు పేదలు ఆందోళన చెందుతూనే ఉంటారు. ధనవంతులు మాత్రం మరింత వృద్ధి చెందుతుంటారు. 'విశ్వగురువు' అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం తన సొంత పౌరులను పదేపదే వచ్చే ధరల షాక్? నుంచి రక్షించలేకపోతోంది." ప్రతిపక్షాలు ఎల్‌పీజీ ధరల పెంపుపై విమర్శలు చేస్తుండగా, ప్రభుత్వ వాదన మాత్రం భిన్నంగా ఉంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎల్?పీజీ ధరలు భారీగా పెరిగినప్పటికీ, భారతీయులు మాత్రం ఇతర దేశాలతో పోల్చితే అత్యంత తక్కువ ధరలకే వంట గ్యాస్? పొందుతున్నారని కేంద్రం పేర్కొంది. పొరుగుదేశాలైన పాక్, నేపాల్, బంగ్లాదేశ్?, శ్రీలంకల్లో ఉన్న ధరల కంటే మన దేశంలో చాలా తక్కువ ధరకే ఈ వంట గ్యాస్ లభిస్తోందని స్పష్టం చేసింది. అంతేకాదు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా లాంటి అభివృద్ధి చెందిన దేశాల కంటే కూడా ఈ ధరలు తక్కువేనని తెలిపింది. ఈ సంక్షోభ సమయంలో హర్మూజ్? జలసంధి ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ఇంధన రవాణాను కొనసాగించగలిగిన కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని, అందువల్లే దేశంలో ఎల్‌పీజీ, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా చూసుకోగలిగామని పేర్కొంది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులు ప్రతి రీఫిల్‌పై రూ.300 సబ్సిడీ పొందుతారు. ఈ సబ్సిడీపోగా వారు వంటగ్యాస్ సిలిండర్ కోసం రూ.642 చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ సబ్సిడీ గతేడాది ప్రకటించినట్లు ఏడాదికి 9 రీఫిల్‌లకు కాకుండా, ఇప్పుడు మొదటి 4 రీఫిల్?లకు మాత్రమే పరిమితం చేశారు. కాగా, తాజా ధరల పెంపునకు ముందు, విక్రయించే ప్రతి ఎల్?పీజీ సిలిండర్?పై చమురు కంపనీలు దాదాపు రూ.703 నష్టపోతున్నట్లు అంచనా.

## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు

రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. ఈ చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి మంచి ఊపునిచ్చాయని పేర్కొన్నారు. ఎనిమిదో భారత్-ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం దిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఇండోనేసియా విదేశాంగ మంత్రి మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, సుగియోనోలు కీలక అంశాలపై చర్చించారు. "ఎనిమిదో భారత్-ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం కోసం మీకు (సుగియోనో), మీ ప్రతినిధి బృందానికి దిల్లీలో స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉంది. గత నెలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా మనం కలుసుకునే అవకాశం లభించింది. మీరు మళ్లీ భారతదేశాన్ని సందర్శించడానికి సమయం కేటాయించినందుకు అభినందనలు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత్-ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశం జరుగుతోంది. ఈ నాలుగేళ్ల కాలంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మంచి పురోగతిని సాధించాయి. 2025నాటికి భారత్, ఇండోనేసియా దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. అలాగే గతేడాది దేశ 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే గౌరవం మాకు దక్కింది"

**ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో**

ప్రధాని నరేంద్ర మోదీ జకార్తా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, మంచి ఫలితాలను ఇస్తుందని తాను ఆశిస్తున్నానని ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో వ్యాఖ్యానించారు. తనకు, తన ప్రతినిధి బృందానికి అందించిన ఆప్యాయమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. వాస్తవానికి కొన్ని వారాల క్రితమే తాను దిల్లీ పర్యటనకు వచ్చానని, మళ్లీ రావడానికి ఏదో ఒక కారణాన్ని వెతుకుతూనే ఉన్నానని చెప్పారు. ఈ పర్యటన మన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని తాను భావిస్తున్నానని వెల్లడించారు. "త్వరలో భారత ప్రధాని ఇండోనేసియా పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో భారత్, ఇండోనేసియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మేము ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నామో ఈ సమావేశం తెలియజేస్తుంది. ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, అనేక ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా. అలాగే జకార్తాలో ప్రధాని మోదీకి స్వాగతం పలికే ఏర్పాట్లకు దోహదపడుతుందని భావిస్తున్నాం. 2022లో జరిగిన గత జాయింట్ కమిషన్ సమావేశం నుంచి ఇరు దేశాలు పరస్పర సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించడానికి, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించడానికి, అలాగే ప్రభోవో సుబియాంటో భారత పర్యటన సందర్భంగా నాయకుల మధ్య జరిగిన సమావేశ ఫలితాలపై తదుపరి చర్యలు తీసుకోవడానికి ఇదొక ముఖ్యమైన సమావేశం" అని సుగియోనో తెలిపారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో కలిసి 8వ భారత్-ఇండోనేసియా సంయుక్త కమిషన్ సమావేశానికి సహ-అధ్యక్షత వహించేందుకు ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో దేశ రాజధాని దిల్లీకి వచ్చారు. భారత్, ఇండోనేసియాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసే కీలక చర్యల్లో భాగంగా పలు వ్యూహాత్మక రంగాలలో సహకార పరిధిని విస్తరించే లక్ష్యంతో ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో కీలక ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని ఒక అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

swarna sagaram_Swarna sagaram.qxd 6/7/2026 10:05 PM Page 1



# "ఆదర్శప్రాయుడు" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





## పాపిరెడ్డిపాలెం లో విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా బక్కామస్తానయ్య

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 7

అందరికీ ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనలో ముందుకు పోతున్నయువకుడు బక్కామస్తానయ్య పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామంలోఆ మహనీయుని విగ్రహం పెట్టాలన్న ఆశయం ఈరోజు యువత సహాయ సహకారాలతో నెరవేరినట్లు తెలిపారుఈ సందర్భంగా యువత ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనసమాజానికి అందించిన సేవలను వివరించారు.డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక కులానికే కాక అందరికీమార్గదర్శకుడైనట్లు తెలిపారు.మహిళాభ్యుదయానికి కృషిచేసిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.దేశంతో పాటువిదేశాలలో ఆయన కీర్తి చిరస్థాయిగా నిలిచిపోయినట్లు తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాలు కేవలం హరిజన వాడల్లోనేకాకుండా బహిరంగ ప్రదేశాలలో గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలన్నారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువత సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉచిత వెయిట్ లిఫ్టింగ్ వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది.

## ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందించిన నిర్వాహకులు

స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 07

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని అమ్మాపాలెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసులు,క్రీడాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వెయిట్ లిఫ్టింగ్ వేసవి శిక్షణ శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ కోపిల రాణి బహుమతులు అందించారు. బాలబాలికలకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 24, 2026న ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం జూన్ 7, 2026 వరకు కొనసాగింది. శిక్షణ పొందిన బాలబాలికలు వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రాథమిక నైపుణ్యాలను అలవర్చుకుని భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించేందుకు సిద్ధమవుతున్నారని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అమ్మపాలెం ఉప సర్పంచ్ బోడపట్ల రాజేంద్ర ప్రసాద్, క్యాంప్ ఇంచార్జి మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ కొత్త రాంబాబు , ప్రెసిడెంట్ మండలజు సుధాకర్ , సీనియర్ లిఫ్టర్ మారబోయిన లక్ష్మినారాయణ , సీనియర్ బాడీ బిల్డర్ చిర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# విద్యానగర్ లో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యవర్గ సమావేశం

కోట స్వర్ణసాగరం జూన్ 7



విశ్వహిందూ పరిషత్– దక్షిణాంధ్రప్రదేశ్ గూడూరు జిల్లా కోట ప్రఖండ ,శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం జిల్లా అభ్యాస వర్గ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రతి ప్రఖండ నుండి ప్రఖండ కార్యకర్తలు మరియు గూడూరు జిల్లా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అభ్యాస వర్గ శనివారం సాయంత్రం నుండి ఆదివారం సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది.ఈ అభ్యాస వర్గ శనివారం సాయంత్రం సత్సంగం తో మొదలయ్యి ఆదివారం ఉదయం అనేక అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రాంత అధికారులు కూడా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా అభ్యాసాలు మరియు కాలాంశాలు నిర్వహించి వారికి పరిషత్ యొక్క కార్యము, కార్యక్రమాలు మరియు కార్యకర్తల నిర్మాణం పై అవగాహన కల్పించడం జరిగింది. నీలం సురేంద్ర రెడ్డి,శివశంకర్,మురళి రెడ్డి అంకాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునిరామిరెడ్డి కర్మక్రియల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

స్వర్ణ సాగరం ఏర్పేడు :



ఏర్పేడు మండలం ఇసుకతాగేలి గ్రామంలో మునిరామిరెడ్డి కర్మక్రియల కార్యక్రమం ఆదివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, శివశంకరరెడ్డి, సూరి నాయుడు, సుధాకర్ రెడ్డి, కేశినేని సుబ్రమణ్యం, వై. మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొని మునిరామిరెడ్డికి నివాళులర్పించారు.

# క్రీడా పోటీలు నిర్వహించడం "శ్రీపతి రాము"కెసాధ్యం

## చిన్న చెరుకూరులో విద్యా ఫౌండేషన్ ద్వారా క్రికెట్ టీం విజేతలబహుమతి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్7



గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో జనసేన నేత శ్రీపతి రాము కృషి అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర పేర్కొన్నారు. మండలంలోని చిన్న చెరుకూరులో ఆదివారం జనసేన నేత శ్రీపతి రాము ఆధ్వర్యంలో విద్యా ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన క్రికెట్ టీం విజేతలకు నగదు బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా భూమి సురేంద్ర మాట్లాడుతూ శ్రీపతి రాము ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరిపి యువతకు ఆదర్శంగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులలో విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కొణతం రఘు బాబు జనసేన పార్టీ అభిమానులు స్థానికులు క్రీడాకారులు పాల్గొన్నారు

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం: మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్, 07



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంపురపాలక సంఘం పరిధిలోని వైఎస్సార్ రోడ్డులో నిర్వహించిన 'యోగాంధ్ర' ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. యువత ప్రతిరోజూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. డీఎల్‌డీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందని తెలి పారు. యోగా సాధన ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. యోగ శిక్షకు డు గురుస్వామి రెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన విధానాలపై పాల్గొ న్న వారికి సమగ్ర శిక్షణ అందించారు.యోగా సాధనపై అవగాహన పెంపొంది ంచేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సమ్మర్ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్-2026 ఘనంగా ముగింపు

మనుబోలు, స్వర్ణ సాగరం:

మనుబోలులో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్–2026 ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిసింది. మొత్తం 10 జట్లు లీగ్ ఫార్మాట్‌లో పాల్గొని ప్రేక్షకులకు అలరించాయి. టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులను మోడుబోయిన ప్రసాద్ మరియు మనుబోలు సీనియర్ ప్లేయర్స్ అందించారు.మొదటి బహుమతిగా రూ.10,000 నగదును మోడుబోయిన ప్రసాద్ ప్రకటించగా,జనసేన ప్రసాద్ అందజేయగా. రెండో బహుమతిని మనుబోలు సీనియర్ టీడీపీ నాయకుడు మోపురు ధనుంజయరెడ్డి ,కుడుములు శ్రీనివాసులు అందజేశారు అందించారు.ప్లే ఆఫ్స్‌లో యం జీ సి టీ మరియు శివాలయం జట్లు క్వాలిఫయర్–1లో తలపడగా యం జీ సి టీ విజయం సాధించి నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో అంబేద్కర్ యూత్ మరియు యం పీ టీ జట్లు పోటీపడగా యం పీ టీ విజయం సాధించింది. అనంతరం జరిగిన క్వాలిఫయర్–2లో కూడా యం పీ టీ గెలుపొందుతూ ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది.ఫైనల్ మ్యాచ్‌లో యం జీ సి టీ మరియు యం పీ టీ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన యం జీ సి టీ నిర్ణీత 6 ఓవర్లలో 65 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన యం పీ టీ జట్టు 6 ఓవర్లలో 53 పరుగు లు మాత్రమే చేయగలిగింది. దీంతో యం జీ సి టీ జట్టు 12 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది.ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విష్ణు 27 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతనికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొని విజేత జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతులు అందజేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.




తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# "సంజీవని బి ఆర్ సి కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డిపిఎం"

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సూచనలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 7

మండలం లోని కోడూరు గ్రామంలో పకృతి వ్యవసాయం సంబంధించి సంజీవిని బి ఆర్ సి కేంద్రాన్ని ఆదివారం అడిషనల్ డిపిఎం సందర్శించారు ఈ సందర్భంగా డిపిఎం ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులను గురించి వివరించారు దీనికి సంబంధించి పీఎం డిఎస్ కిట్టుల ఉపయోగం వలన ప్రయోజనాలు పంటలకు వచ్చే ఆదాయాలు భూమికి అందించే పోషకాలు గురించి కోడూరు రైతులకు అవగాహన కల్పించారు . అందులో భాగంగా పకృతి వ్యవసాయం వైపు ప్రతి కుటుంబం వెళ్లాలని సూచించారు ఈ విషయాలను అందరూ గుర్తించుకొని కలిసికట్టుగా ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలన్నారు. బి ఆర్ సి పనితీరును పరిశీలించారు. బి ఆర్ సి యొక్క అభివృద్ధికి పకృతి వ్యవసాయానికి తమ సహకారం ఉంటుందని తెలిపారు

# "ఎన్ డి ఆర్ జూనియర్ కళాశాలలో చేరండి"

## ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 7

తోటపల్లి గూడూరు మండలం లోని యన్ డి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో

ఇంటర్మీడియట్ ప్రవేశానికిపదవ తరగతి పాసైన విద్యార్థులు మండలంలో ఎన్ డి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వీూజ దీఖూజ జజుజ. గ్రూపులు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లలో చేరవలసి నదిగా ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ కోరారు.

ప్రభుత్వ కళాశాల లో

1) నామమాత్రమైన అడ్మిషన్ ఫీజు తప్ప ఏ ఇతర ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు

2) ఉచితము గా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ ఇవ్వబడును

3) సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్ష ల రికార్డ్స్ మ్యానువల్స్ ఉచితం గా ఇవ్వబడును

4) ప్రతి విద్యార్థికీ ఉచిత మధ్యాహ్న భోజనం అందించబడును

5) ఉచిత బస్సు పాస్ ద్యారా చక్కటి ప్రయాణ సౌకర్యం

6) అనుభవజ్ఞులైన ఖచ్చిత అర్హతలు గల అధ్యాపకులచే బోధన

7)మంచి ఆట స్థలము ప్రయోగ శాలలు

8) గత సంవత్సరం మన కళాశాల లో 92 శాతం ఉతీర్ణత

ఇంకా మరెన్నో అధిక ప్రయోజనాలు కలిగి ఖర్చు లేకుండా ×చీజు=వీజుణ×ూజు రెండు సంవత్సరాలు చదువుకొని ఉన్నత విద్యలో చేరవలసినది విద్యార్థులకు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారుఇతర వివరములకు ఈ క్రింది చిరునామాసంప్రదించాల్సిందిగా కోరారు.

V S KRISHNA PRASAD
M Sc,M Ed,M Phil Ñ
PRINCIPAL ,N D R ప్రభుత్వ జూనియర్ కళాశాల తోటపల్లి గూడూరు

# 8 నతోటపల్లి గూడూరు వైయస్సార్సీపి కార్యకర్తల విస్తృత సమావేశం

## మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకర్ గౌడ్ విజ్ఞప్తి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 7

తోటపల్లి గూడూరు మండల వైయస్సార్సీపి కార్యకర్తల విస్తృత సమావేశం సోమవారం 10 గంటలకు నరుకూరులోని రిషి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి హాజరవుతారని తెలిపారు.మండల వైఎస్సార్సీపి శ్రేణులు హాజరు కావలసిందిగా కోరారు

# శ్రీ పోలేరమ్మకు భక్తిపూర్వక పూజలు

మనుబోలు,స్వర్ణ సాగరం:



మనుబోలు కోదండరాంపురం బీసీ కాలనీలో వెలసిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. ఆదివారం సందర్భంగా అమ్మవారికి అత్యంత వైభవంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజాభిషేకాలు...ఆదివారం ప్రత్యేక పూజల్లో భాగంగా, వేదపండితులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం పసుపు, కుంకుమలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి, భక్తిపూర్వకంగా కుంకుమార్చనలు జరిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు పాల్గొని, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నాగులూరు మధు – కృష్ణమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించి, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కర్ర సాము ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కౌశల్యంతో నిర్వహించిన ఈ ప్రదర్శనను చూసి భక్తులు పులకించిపోయారు. అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది.

సోమవారం 8 జూన్ 2026
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పినాకి సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 7**

మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు జరిపారు ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల.మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు, ఆశ్రమ స్థల దాత పోనక.కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కే తా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంగీత కార్యక్రమం



**నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 7**

. కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వర్తమాన సమాజంలో ఘనంగా సంగీత విభావారి నిర్వహించారు. వర్ధమాన గాయకులు ప్రముఖ గాయకులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం వరకు తమ పాటలతో ప్రేక్షకులను త న్మయత్యపరిచారు. శ్రీ బాలాజీ ఆర్కెస్ట్రా సంగీత విభావరి ప్రతి ఒక్కరిని అలరించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కేత సుబ్బారావు మాట్లాడుతూ సాహితీ సాంస్కృతిక కళా రంగాల సంక్షేమం కోసం తాను జీవితాంతం కృషి చేస్తాను అని అన్నారు. రామచంద్ర రావు. రసూల్. శ్రీలక్ష్మి. ఆనంద్. శ్రీధర్. చిరంజీవి దృవకుమార్ రాజు. తదితరులు తమ పాటలు వినిపించారు. పా టల పోటీలో డాన్స్ పోటీల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు యనమాల నాగేశ్వరరావు. సుస్వర రాజశేఖర్.. డాన్స్ మాస్టర్ రమణయ్య. తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తకు.. ఘన నివాళులర్పించిన -ఇంచార్జ్ యుగంధర్



**శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం మే 8 :**

ఎస్ ఆర్ పురం మండలం ముదికుప్పం పంచాయతీ ఎగువ ముదికుప్పం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త అమరయ్య వడదెబ్బతో మృతి చెందాడు.సమాచారం అందుకున్న రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి గల నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈయన వెంట సంయుక్త కార్యదర్శి రాఘవ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి పెనుమూరు మండల నాయకులు కార్తీక్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వం కొనసాగిద్దాం

**పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 7**






ప్రధాని నరేంద్ర మోడీ నాయ కత్వం ద్వారా అందిస్తున్న అమూల్య మైన సేవలను కొనసాగించుకు ందామని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాల్వాయిపాడు బిజెపి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు గా విచ్చేసినటువంటి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి మండల సమావేశంలో మన దేశ ప్రధాని మోదీ 11 సంవత్సరాల సువర్ణ పాలన గురించి వివరించారు. మోడీ నాయకత్వంలో దేశం అత్యున్నత స్థానంలో నిలిచి అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. అంతర్జాతీయ యోగ డే కార్యక్రమము గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా రూపొందించుకొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# “కౌస్తుభం” నిర్వాహకులపై వచ్చిన అసత్య ఆరోపణలు “అవాస్తవం”

**పట్టా భూమి తప్ప పోరంబోకు భూమి లేదు**
**పక్కా డాక్యుమెంట్లు....**
**ఫోర్జరీ లు పచ్చి అబద్ధం**
**ప్లాట్ల కొనుగోలుదారులు అర్థం చేసుకోవాలి**
**పక్కాగా నుడా అప్రూవల్ కన్వర్షన్**
**ఆధారాలతో వెల్లడించిన సంస్థ నిర్వాహకులు**
**అశోక్ రెడ్డి, రాజు**



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 7**

మండలంలోని ముంగల దొరువుగ్రామంలో ఆదివారం కౌస్తుభం నిర్వాహకులు వేగూరు అశోక్ రెడ్డి సహభాగస్వామి రాజు పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఇటీవల తమపై వస్తున్న అసత్య ఆరోపణలువారు తీవ్రంగా ఖండించారుతమ వద్దప్లాట్లు కొనుగోలు చేసినవారి అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు

తాము ఈ గ్రామంలో 3 ఎకరాలా 018సెంట్లు305 ,3 05/1,305/2,308/1 కొను గోలు చేసి అందుకు నుడాఅ నుమతులు కన్వర్షన్ పక్కా అనుమతులు ఉన్నట్లు వివరిం చారు.అందుకు సంబంధించిన రికార్డులను చూపారుమావద్ద ఆధారాలతో కూడిన 018 సెంట్లు పంచాయతీ 10% కింద అప్పగించినట్లు వివరించారు. తమపై ఆరోపణలు చేసిన వారు రోజుకొక మాట మారుస్తూ అసత్య ప్రచారాలు చేయడం విచారకరమన్నారు తాము పక్కా ఆధారాలతో రికార్డులు చూపిస్తున్నామని ఇందులో అవాస్తవాలు ఉంటే సంబంధించిన అధికారుల ద్వారా విచారణజరుపుకునేందుకు తాము సిద్ధమని వెల్లడించారు

# యువత కేరింతలతో.. రక్తి కట్టించిన దుర్యోధన వధ





**- అగ్నిగుండ ప్రవేశంతో ముగిసిన చిల్లమాకులపల్లి మహాభారత ఉత్సవాలు**

**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: జూ న్ 7:**

చిన్న, పెద్ద తేడా లేకుండా కేరింతలతో దుర్యోధన వధ ఘట్టం రక్తి కట్టించింది. ఆదివారం మండలంలోని చిల్లమాకులపల్లి గ్రామ మహాభారత యజ్ఞ ఉత్సవాలు అత్యంత ఘననీయంగా జరిగింది. ఈ సందర్భంగా దుర్యోధ నుని మడుగులో నుంచి భీముడు తీసుకువచ్చే సన్నివేశం భక్తులను ఆకట్టుకుంది.

అనంతరం దుర్యోధన వధ ఘట్టంలో దుర్యోధనుడు భీమ వాదోపు వాదనలు, సంభాషణలు యువతలను, పెద్దలను ఉగ్రూతులూగించింది . వీరి మధ్య సాగిన సంభాషణలు యుద్ధ సన్నివేశాన్ని... తిలకించే విధంగా చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దుర్యోధన ఘట్టానికి మండలంలోని ముదికుప్పం సర్పంచ్ శీనయ్య కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు.

**భక్తిశ్రద్ధలతో కంకణదారులు అగ్నిగుండ ప్రవేశం..**

మహాభారతం ఉత్సవాల్లో భాగంగా దుర్యోధన వధ ఘట్టం అనంతరం,పాండవుల పట్టాభిషేకం జరిగింది. అనంతరం కంకణదారులు ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో అమ్మవారికి అగ్నిగుండ ప్రవేశం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహికులు అన్న ప్రసాదం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నారాయణరెడ్డి, గురుస్వామి రెడ్డి,దేవేంద్ర రెడ్డి, లోకనాథ్ రెడ్డి, ఇంకా తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ లో పాల్గొని పార్టీ ని బలోపేతం చేయాలి

**క్రాకుటూరు పుష్పాంజలి**



**కోట స్వర్ణసాగరం జూన్ 7**

రానున్న స్థానిక ఎన్నికలలో యువత పాల్గొని బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని క్రాకుటూరు పుష్పాంజలి అన్నారు.ఆదివారం బహుజన సమాజ్ పార్టీ,రాష్ట్ర మహిళా కొ ఆర్డినేటర్ శ్రీమతి క్రాకు టూరు.పుష్పాంజలి గూడూరు నియోజక వర్గ పర్యటనలో భాగంగా,గూడూరు, కోటలో పార్టీ నాయుకులతో కలసి,కోట మండల కేంద్రంలోని సుందర పురం కాలనీలో శ్యామసుందరపురం కాలనీలో పర్యటించి,బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు, పార్టీ ఎన్నికల గుర్తు అయిన ఏనుగు గుర్తును ప్రచారం చేస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ లో పాల్గొని పార్టీని భాలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం నియోజకవర్గంకు మహిళా కన్వీనర్లను గూడా ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయుకులు,నాసిన భాస్కర్ గౌడ్,జిల్లా నాయుకులు, సుందరం దాసరి,నియోజక వర్గ నాయుకులు రాజు,మీజూరు, సుబ్రహ్మణ్యం,నియోజక వర్గం అధ్యక్షులు మురళీ కృష్ణ యాదవ్,నియోజక వర్గం నాయుకులు యాకసిరి రవి కుమార్ పాల్గొని ఓటర్ల ను చైతన్యం చేయడం జరిగింది.

# హంస వాహనంపై.. విహరించిన.. రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాలుడు..





**కార్వేటినగరం : (శ్రీరంగరాజపురం:) స్వర్ణసాగరం మే 8 :**

కార్వేటినగరం మండలం, స్థానిక గ్రామంలో వెలిసిన రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొ లిపి... హోమం పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మధ్య స్వామివారికి మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు గోవింద నామ స్మరణం.. లో.. మునిగి పోవడం తో ఆలయ పరిసరాలు పులకించిపోయింది.

**హంస వాహనంపై విహరేగిన వేణుగోపాలుడు..**

రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ నిర్వహకులు, టిటిడి అధికారులు ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో స్వామివారిని ఆలయ పరిసర గ్రామాల్లో హంస వాహనంపై విహరే గారు. స్వామివారి రాకతో ప్రతి గుమ్మం దగ్గర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని తనివి తీరా తిలకించి తన్మయత్నం చెందారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తలకు దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

# వీరంపల్లిలో పోలీసుల అవగాహన సదస్సు

**- నేరాల నియంత్రణపై ప్రజలకు దిశానిర్దేశం**

**మనుబోలు, స్వర్ణ సాగరం:**

మండలంలోని వీరంపల్లి గ్రామంలో షెడ్యూల్ ప్రకారం పోలీసులు ‘జాగూరా’ (కమ్యూనిటీ అవేర్‌నెస్ అండ్ సేఫ్టీ అవుట్‌రీచ్) కార్యక్రమాన్నిఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు సీఐ గుత్తి వెంకట్రావు, మనుబోలు ఎస్ఐ యం. శివ రాకేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రధానంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు.ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, హెల్మెట్ ధరించడం వంటి జాగ్రత్తల గురించి తెలియజేశారు. దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సూచించారు.చట్టపరమైన అంశాలు సామాజిక భద్రతకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు వివరించారు.గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు చోటు చేసుకోలేదని, ప్రశాంతంగా కార్యక్రమం ముగిసిందని స్థానిక ఎస్ఐ తెలిపారు.

# కృపా లక్ష్మి.. రాకతో.. పులకించిన గంగమాంబపురం





**కార్వేటి నగ రం: (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం జూన్ 8 :**

కార్వేటినగరం మండలం గంగ మంబాపురం గ్రామంలో ఆదివారం అమ్మవారి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కృపా లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టపాకాయలు బాణాసంచాలతో, మంగళ వాయిద్యాలతో... పూల వర్షాలతో.. అడుగడుగునా నీరాజనంతో స్వాగతం పలికారు. దీంతో గంగమాంబా పురంలో ఒక పండగ వాతావరణం నెలకొనడమే కాకుండా.. గ్రామంలోని ప్రజలు కృపా లక్ష్మి స్మరణతో పులకించిపోయారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమన్వయకర్త కృపా లక్ష్మి పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో అమ్మవారి ఆశీస్సులతో గ్రామాలకు మంచి రోజులు రాబోతున్నాయని... ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు సతీష్, రామిరెడ్డి, మురాజ్, నరేష్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ ప్రకాష్, జిల్లా బూత్ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప తదితరు నేతలు పాల్గొన్నారు.

# మళ్లీ స్కూల్ బాట పట్టిన పూర్వ విద్యార్థులు,

## 30 ఏళ్ల తర్వాత కలిసిన 1995-96 బ్యాచ్ సహచరులు

## చిన్ననాటి జ్ఞాపకాలతో భావోద్వేగ క్షణాలు,

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు,

**స్వర్ణసాగరం - కేవీబీపురం**



కేవీబీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా ఒకేచోట చేరి అపూర్వ కలయికను నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న సహచరులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు.వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్న పూర్వ విద్యార్థులు తమ హోదాలు, బాధ్యతలను పక్కనపెట్టి మరోసారి విద్యార్థులుగా మారిపోయారు. పాత తరగతి గదులను సందర్శిస్తూ, ఒకప్పుడు కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులతో సరదాగా ముచ్చటిస్తూ, పాఠశాల రోజుల్లో జరిగిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలే తమ జీవిత విజయాలకు పునాదిగా నిలిచాయని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఒకరి కుటుంబ, వృత్తి విషయాలను మరొకరు తెలుసుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భావోద్వేగానికి లోనయ్యారు.ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు మాట్లాడుతూ, పాఠశాల జీవితం ప్రతి ఒక్కరి జీవితంలో మరపురాని అధ్యాయమని అన్నారు. కాలం గడిచినా విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు, ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవం ఎన్నటికీ చెదరిపోవని పేర్కొన్నారు. సమాజంలో తాము సాధించిన ప్రతి విజయానికి పాఠశాల విద్యే బలమైన పునాది అని అన్నారు.ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు సాల్మన్, బుచ్చినాయుడు కండ్రిగ మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, కేవీబీపురం ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం తమకు గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.పూర్వ విద్యార్థుల ఈ ఆత్మీయ సమ్మేళనం పాత జ్ఞాపకాలను మళ్లీ సజీవం చేస్తూ అందరికీ మరపురాని అనుభూతిని మిగిల్చింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో దద్దాల



**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 07**

కనిగిరి మున్సిపాలిటీ,షాది ఖానాలో వైఎస్సార్సీపీ జిల్లా మహి ళా నాయకురాలు షేక్ షకీలా కుమార్తె వివాహ వేడుకలలో ఆదివారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పులి శాంతి,సిరుప గోవర్ధన్ రెడ్డి, అయిమల్ల నాగమణి,షేక్ ఖాధర్ జిలాని,మద్దిశెట్టి భారతి, ఇండ్ల భాను,పోలక సిద్ధారెడ్డి,తాతపూడి సురేష్, మహాలక్ష్మి, షేక్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై జరిగే నిరసన సదస్సును జయప్రదం చేయండి - దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 07**



కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టో హామీలు,సూపర్ సిక్స్ వాగ్దానాలను సంపూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరుపై మరియు వెన్నుపోటు పొడిచిన వైనంపై గౌరవ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "వెన్నుపోటుకు రెండేళ్లు"నిరసన కార్యక్రమంలో భాగంగా కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ కార్యాలయంలో రేపు (08-06-26) అనగా సోమవారం ఉదయం 10 గంటలకు కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై నిరసనగా నల్ల బెలూన్లు ఎగురవేయుట మరియు ఇండోర్ మీటింగ్ తో పాటు యువత, మహిళా, రైతులకు చేసిన మోసాలపై వీడియో ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటన లో నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు తెలిపారు. కావున ఈ సమావేశం లో పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, మీడియా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

## సురక్షిత ఆహారం -- ఆరోగ్యకర జీవనం

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 07**



ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కనిగిరి పట్టణంలోని మటన్ మార్కెట్, చేపల మార్కెట్ ప్రాంతాలలో కనిగిరి పురపాలక సంఘం మరియు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సురక్షిత ఆహారం, మంచి ఆహార అలవాట్లపై ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి ఒక్కరి హక్కు కాగా, సురక్షితమైన ఆహారాన్ని అందించడం, వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేయడం,సరైన విధంగా నిల్వ చేయడం,విక్రయ సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం ద్వారా ఆహార సంబంధిత వ్యాధులను నివారించవచ్చని చెప్పారు.సురక్షితమైన ఆహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.అలాగే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నియమాలు--2026 పై అవగాహన కల్పించారు.వ్యర్థాలను తడి,పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘానికి అందించాలని, మార్కెట్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.సామాజిక సేవా కార్యకర్త గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ కలుషిత ఆహారం కారణంగా ముఖ్యంగా చిన్నారులు,మహిళలు ఎక్కువగా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, సురక్షితమైన మరియు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,మార్కెట్ వ్యాపారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో చెలరేగిన మంటలు ఇద్దరు రైతుల గడ్డివాములు దగ్ధం.. ఒక ఇంటికి తీవ్ర నష్టం

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 07**

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ 23వ వార్డులో ఆదివారం రోజు ఘోర అగ్నిప్రమాదం సంభవించింది.కాలనీలోని ములకలపల్లి సీతారాములు దొడ్లో ఉన్న సుమారు 700 గడ్డిమోపుల వాములు అగ్నికి



ఆహుతయ్యాయి.ఇందులో ఆత్కూరి నాగేశ్వరావుకు చెందిన 300 గడ్డిమోపులు, ములకలపల్లి సీతారాములు శంకర్‌కు చెందిన 400 గడ్డిమోపులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ గడ్డివాముల పక్కనే కర్నె చుక్కయ్య ఇల్లు ఉండటంతో,మంటల వేడికి ఆయన ఇంటి గోడ సైతం కుప్పకూలిపోయింది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# చిలకవారికండ్రిగలో క్రికెట్ సంబరం,

## సివికే క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఫైనల్‌కు మునిరాజు నాయుడు శ్రీకారం,

## విజేతలకు నగదు బహుమతుల ప్రదానం -- యువత క్రీడల్లో రాణించాలని పిలుపు,



**స్వర్ణసాగరం -తొట్టంబేడు,**

తొట్టంబేడు మండలం చిలకవారికండ్రిగ గ్రామంలో నిర్వహించిన సివికే క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఫైనల్ పోటీలు ఆదివారం క్రీడాభిమానుల సందడి మధ్య ఘనంగా ముగిశాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావెళ్ల మునిరాజు నాయుడు ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత తమ ప్రతిభను క్రీడల ద్వారా చాటుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.10 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.5 వేల నగదు బహుమతిని మునిరాజు నాయుడు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ఆటగాళ్లను అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో ఏజీపీ కమల్ కుమార్, తొట్టంబేడు సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.

# స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

## భక్తులతో నిండిపోయిన కాణిపాకం





**కాణిపాకం, స్వర్ణ సాగరం జూన్ 7**

స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కి విరాళం ఒక లక్ష 116 చెక్కుని ఆలయ అధికారులకు అందజేసిన చంద్రశేఖర్ నాయుడు వారి కుటుంబ సభ్యులు గిరింపేట చిత్తూరు వాస్తవ్యులు, వీరికి ఆలయ అధికారులు స్వామివారి దర్శనం ఏర్పాటుచేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వాసు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు కాణిపాకం పంచాయతీ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, తదితరులు ఉన్నారు, ఆదివారం సెలవు దినం కావడంతో స్వామివారి ఆలయంలో కొనసాగుతున్న భక్తుల వృద్ధి వేసవి సెలవులు క్యూ లైన్ లో ధిక్కరించిన భక్తులు భక్తుల సౌకర్యార్థం మంచినీరు కూలర్లను తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఆలయ పెంచల కిషోర్, చంటి బిడ్డ తల్లిదండ్రులకు వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక లైన్లో ఏర్పాటుచేసి స్వామి వారి దర్శనం ఏర్పాట్లను చేశారు.

# ఆహార భద్రత పాటించాలి.

## సీనియర్ సివిల్ జడ్జి వై జె పద్మశ్రీ.



**ముత్తుకూరు.. స్వర్ణ సాగరం**

ప్రతి మనిషి తీసుకునే ఆహారం నందు ఆహార భద్రత ప్రమాణాలు పాటించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై జె పద్మశ్రీ అన్నారు. హైకోర్టు ఉత్తర్వులు అనుసరిస్తూ ఆదివారం కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామం నందు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా కార్మికులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున హాజరై అవగాహన పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆహారం తీసుకునే సందర్భంలో బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆహార భద్రత పాటిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వజ్రాలపురం లో స్థాపించిన కేఎంటి క్రికెట్ స్టేడియం లో గెలుపొందిన క్రికెట్ టీమ్ లకు బహుమతులు పంపిణీ





**బంగారుపాలెం స్వర్ణ సాగరం జూన్ 7**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని బొమ్మాయిపల్లె పంచాయతీ అరగొండ రోడ్డు వజ్రాలపురం వద్ద కోటపాటి తులసి మహాలక్ష్మి పునీత్ ఆధ్వర్యంలో నిర్మించిన కే ఎం టి స్టేడియం నందు జరిగిన టి20 క్రికెట్ పోటీలలో 20 క్రికెట్ జట్లు పాల్గొనగా అందులో మొదటి బహుమతి తగ్గువారిపల్లి వంశి టీం 17.000వేల రూపాయలు గెలుపొందగా బహుమతిని బొమ్మయిపల్లె శ్రీ పోతులూరి వీరబ్రహ్మ స్వామి దేవస్థానం ధర్మకర్తలు కోటపాటి పట్టాభి మునస్వామి,నారాయణస్వామి లు విరాళంగా ఇవ్వగా రెండవ బహుమతి కచ్చేటివారిపల్లి రాజేష్ టీం 7000 రూపాయలు గెలుపొందగా బెంగళూరు అన్నపూర్ణ ట్రేడర్స్ విరాళంగా అందించారు ఈ ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా వచ్చేసిన చిత్తూరు జిల్లా పార్లమెంట్ టిడిపి ఈడిగా సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజుగౌడ్ పాల్గొని క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కె ఎం టి స్టేడియం వ్యవస్థాపకులు కోటపాటి తులసి,మహాలక్ష్మి, పునీత్, నిరంత్, కోటపాటి పట్టాభి, మునస్వామి,నారాయణ స్వామి,క్రికెట్ విజేతలు గ్రామస్థులు పాల్గొన్నారు

# బిజినెస్

## దిగివస్తున్న బంగారం ధర.. వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

## కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్ న్యూస్.. భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!

**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.

**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.



**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్ఎల్ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయె

ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిద్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిద్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

స్టాండర్డ్ డిడక్షన్

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు




'పాన్' ఎప్పుడు తప్పనిసరి?

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# నవ్యాంధ్రలో క్రికెట్ సందడి ప్రారంభం

ఏపీఎల్-2026కు సర్వం సిద్ధం.. మూడు నగరాల్లో క్రికెట్ పండుగ

యువ ప్రతిభకు వేదికగా ఏపీఎల్

అత్యాధునిక సదుపాయాలతో పోటీల నిర్వహణ

క్రీడలతో పాటు సాంస్కృతిక వైభవం

ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ స్పోర్ట్స్,**

రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ సంబరాలకు వేదికగా నిలిచే ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)-2026 ఐదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ టోర్నీ ద్వారా క్రికెట్‌ను రాష్ట్ర నలుమూలలకు విస్తరింపజేయాలనే లక్ష్యంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ముందుకు సాగుతోంది. నగరంలోని ఏసీఏ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) ఏపీఎల్-2026 విశేషాలను వెల్లడించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి ఇది కొత్త దిశగా నిలుస్తుందని, యువ క్రికెటర్లకు మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈసారి ఏపీఎల్‌ను ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా విశాఖపట్నం, కడప, మంగళగిరి నగరాల్లో నిర్వహిస్తున్నట్లు చిన్ని తెలిపారు. మొత్తం ఏడు జట్లు పాల్గొనే ఈ టోర్నీలో జూన్ 9 నుంచి 14 వరకు విశాఖలో, జూన్ 17 నుంచి 21 వరకు కడపలో, జూన్ 24 నుంచి 30 వరకు మంగళగిరిలో మ్యాచ్‌లు జరుగుతాయని చెప్పారు. సెమీఫైనల్స్, ఫైనల్ పోటీలు మంగళగిరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గత ఏడాది ఫైనల్ మ్యాచ్‌లకు వేలాదిమంది ప్రేక్షకులు హాజరై విశేష ఆదరణ లభించిందని గుర్తుచేస్తూ, ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న యువ క్రికెటర్లకు ఏపీఎల్ గొప్ప అవకాశ వేదికగా నిలుస్తోందని చిన్ని పేర్కొన్నారు. ఈ టోర్నీలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నామని, స్థానిక ప్రతిభను జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. ఇటీవల గుంటూరుకు చెందిన యువ క్రికెటర్ రషీద్‌కు ఇండియా-ఏ జట్టులో అవకాశం రావడం రాష్ట్ర క్రికెట్ అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. విద్యార్థులకు ఉచిత ప్రవేశం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉచిత పాసులు అందించనున్నట్లు చిన్ని వెల్లడించారు. విద్యాసంస్థలకు ముందుగానే మ్యాచ్‌ల షెడ్యూల్ అందించి, విద్యార్థులు ప్రత్యక్షంగా మ్యాచ్‌లు వీక్షించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విశాఖ, కడప, మంగళగిరి వేదికల్లో అత్యాధునిక సదుపాయాలతో, ఫ్లడ్‌లైట్ల వెలుగులో మ్యాచ్‌లను నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మంగళగిరిని రాష్ట్ర క్రికెట్‌కు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఏపీఎల్‌ను కేవలం క్రికెట్ టోర్నీగా కాకుండా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఉత్సవంగా నిర్వహిస్తున్నామని చిన్ని తెలిపారు. తోలుబొమ్మలాట, కోలాటం, జానపద కళారూపాలు, సినీ, సంగీత రంగ ప్రముఖుల ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. మ్యాచ్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు క్రికెట్ అభిమానులు వీక్షించేలా జియో స్టార్ స్పోర్ట్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అలాగే విశాఖలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏపీఎల్-2026 కేవలం క్రికెట్ టోర్నీ మాత్రమే కాదు.. యువత కలలకు వేదిక, రాష్ట్ర ప్రతిభకు గుర్తింపు, నవ్యాంధ్ర క్రీడా భవిష్యత్తుకు బలమైన పునాది అని కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ సానా సతీష్ బాబు పాల్గొన్నారు.




# స్పోర్ట్స్

## తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ంవర్ ఎఫ్‌ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరు-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచిత రామ్

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీజు+ూ158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా..?

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

## 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీూ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.